teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 204 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 23 జనవరి 2026 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## పీవీ సింధు చారిత్రక రికార్డు

500 విజయాల మైలురాయిని అందుకున్న తొలి భారత షట్లర్ ఇండోనేసియా మాస్టర్స్‌లో ఘనత



## గ్రూప్-1 మెయిన్స్ వివాదం

హైకోర్టులో తీర్పు వాయిదా... ఉత్కంఠలో అభ్యర్థులు



హైదరాబాద్, జనవరి 22 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్స్ పిటిషన్ పై తీర్పును హైకోర్టు వాయిదా వేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును చీఫ్ కోర్టులో టీజీపీఎస్సీ అప్పీల్ చేయగా గురువారం విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్ తీర్పును ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది. తీర్పు కాపీ

మిగతా 2 లో

## న్యూ ఇయర్ వేళ మత్తులో డ్రైవింగ్



### 270 మంది వాహనదారులకు జైలు శిక్ష

### నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చార్జిషీట్లు

హైదరాబాద్, జనవరి 22 (తీన్మార్ న్యూస్): నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రోడ్డు ప్రమాదాలు జరుగకుండా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు గత సంవత్సరం డిసెంబర్ నెలలో చేపట్టిన డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించిన విషయం తెలిసిందే. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో దొరికిన 270 మంది వాహనదారులు కొత్త సంవత్సరంలో జైలు పాలయ్యారు. డిసెంబర్ నెలలో 24వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించిన స్పెషల్ డ్రంకన్ డ్రైవింగ్ తనిఖీల్లో దొరికిన వారిపై కేసులు నమోదు చేశారు. వారందరిపై హైదరాబాద్ లోని వివిధ న్యాయస్థానాల్లో చార్జిషీటు దాఖలు చేశారు. పోలీసు లు దాఖలు చేసిన చార్జిషీట్లను విచారించిన న్యాయమూర్తులు 270 మంది వాహనదారులకు జైలు శిక్షలను విధించిందని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు గురువారం తెలిపారు. ఈ నేపథ్యంలో మద్యం సేవించి వాహనాలను నడిపే వారిపై పోలీసులు చట్టపరంగా కఠినంగా ఉంటామని హెచ్చరించారు. డ్రంకన్ డ్రైవింగ్ లో పట్టుబడ్డ వాహనదారులు వారు పని చేసే సంస్థలు, చదివే విద్యాసంస్థలకు కూడా లేఖలు రాసి వారి పై నమోదైన కేసు వివరాలు, మద్యం సేవించిన బీఏసీ కౌంట్ వివరాలను పంపిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.





## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనం

మాజీ మంత్రి కేటీఆర్‌కు సిట్ నోటీసులు

కేటీఆర్ ఇంటికి వెళ్లి నోటీసులు అందజేసిన విచారణాధికారులు

.. వివరాలు 2లో



## ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను చేరుకోని కంపెనీల జోన్లు రద్దు

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశం

.. వివరాలు 6లో



## రాబోయే రోజులు బీసీలవే

ప్రజా ప్రభుత్వంలో వారికి పూర్తి న్యాయం : మహేశ్ కుమార్ గౌడ్

.. వివరాలు 6లో

## గురుకుల ప్రవేశాల దరఖాస్తు గడువు పొడిగింపు

జనవరి 25 వరకు అవకాశం



హైదరాబాద్, జనవరి 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షల దరఖాస్తుల

మిగతా 2 లో



## సింగరేణి నైనీ టెండర్ల రద్దు

అవినీతి ఆరోపణలపై డిప్యూటీ సీఎం భట్టి సీరియస్

త్వరలోనే కొత్త టెండర్లు పిలుస్తామని అధికారుల వెల్లడి

హైదరాబాద్, జనవరి 22 (తీన్మార్ న్యూస్): సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో కోల్ మైన్స్ టెండర్ల విషయంలో గత కొద్ది రోజులుగా తీవ్ర విమర్శలు

మిగతా 2 లో

## బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- మున్సిపాలిటీలను కాంగ్రెస్ నిర్వీర్యం చేస్తోంది
- మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజం



హైదరాబాద్, జనవరి 22 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీలను నిర్వీర్యం చేస్తోందని, అభివృద్ధిని గాలికి వదిలేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అమలు కాని హామీలపై విసిగిపోయి పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆరఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. గురువారం

మిగతా 2 లో

## ధాన్యం సేకరణలో సరికొత్త రికార్డు

- రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం
- ఐదు రకాల సరుకులు.. రైతులకు సన్నాల బోనస్



హైదరాబాద్, జనవరి 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో వచ్చే ఏడాది నుంచి రేషన్‌బియ్యం లబ్దిదారులకు సన్నబియ్యంతో పాటు ఐదు రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ

మిగతా 2 లో

## సింగరేణి నైనీ కోల్ బ్లాక్ వివాదం

విచారణకు రంగంలోకి దిగిన కేంద్ర బృందం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక ఆదేశం

02

## తెలంగాణకు రెండో అమృత్ భారత్ రైలు

నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

చర్లపల్లి నుంచి కేరళ రాజధానికి నేరుగా సౌకర్యం

జనవరి 23న వర్చువల్‌గా జెండా ఊపనున్న ప్రధాని



06

## మేడారం భక్తులకు శుభవార్త

ఆకాశం నుంచి సమ్మక్క- సారలమ్మల దర్శనం

ప్రారంభమైన హెలికాప్టర్ సేవలు



తెలంగాణ బ్యూరో, జనవరి 22 (తీన్మార్ న్యూస్): మేడారం జాతరకు వచ్చే భక్తులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో గురువారం నుంచి మేడారం జాతర సందర్భంగా హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. భక్తుల

మిగతా 2 లో

## జనవరి 27 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం



# గ్రామాలు కన్నతల్లిలాంటివి

## రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 22 (తీన్మార్ న్యూస్): గ్రామాలు కన్నతల్లిలాంటివని, గ్రామాభివృద్ధికి చేసిన సేవలు కలకాలం గుర్తుండిపోతాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో జరుగుతున్న సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికతో వ్యవస్థను ఏర్పాటు చేసుకొని ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి పంచాయతి లకు వచ్చే నిధులపై పూర్తి అవగాహన కలిగి, వాటిని సమర్థంగా వినియోగించి సమగ్ర అభివృద్ధి సాధించాలని సూచించారు. పదవులు తాత్కాలికమని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని చిరస్థాయిగా పేరు నిలిచేలా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రామాల అభివృద్ధికి ఇప్పటికే రూ.237 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచులు, సర్పంచులు సమన్వయంతో ప్రజల గుండెల్లో నిలిచే పనులు చేయాలని సూచించారు. గ్రామస్థాయి మాస్టర్ ప్లాన్ రూపొందించుకొని, గ్రామసభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు త్వరలో మంజూరవుతాయని తెలిపారు. పుట్టి పెరిగిన ఊరికి రాష్ట్ర, జాతీయ అవార్డులు సాధించేలా కృషి చేయాలని, ఇష్టంతో కష్టపడి పనిచేయాలని సర్పంచులకు సూచించారు. మహిళా సంఘాల ద్వారా అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో సర్పంచులు భాగస్వాములు కావాలని కోరారు. కటిక పేదరిక నిర్మూలన, చిన్నపిల్లల వివాహాల నివారణలో సర్పంచుల పాత్ర కీలకమని అన్నారు. అధికారం ఉందని నిధుల దుర్వినియోగానికి పాల్పడవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా సమ్మక్క–సారక్క జాతరకు సర్పంచులను ఆహ్వానించారు. అనంతరం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ నిధులతో పాటు స్థానిక వనరుల ద్వారా పంచాయతిలకు ఆదాయం సమకూర్చుకునే సమగ్ర కార్యాచరణ రూపొందించాలన్నారు. మూడు నెలలకు ఒకసారి గ్రామ సభలు నిర్వహించి గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం చేయాలని సూచించారు. సర్పంచ్ గ్రామ ప్రథమ పౌరుడని, మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సేవకుల్లా పనిచేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ శిక్షణలో ఇచ్చిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో సమగ్ర పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాభి వృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, డీపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# నేడు జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

జనగాం జిల్లా, జనవరి 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా (ఈ నెల 23 న ) జనగాం జిల్లాలో పలు ప్రారంబోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలు ఉన్న సందర్భంగా అందుకు సంబందించిన పనులని గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. హైదరాబాద్ నుండి జనగాం పట్టణం లోకి వచ్చే ఎంట్రన్స్ (జనగాం బై పాస్ ) వద్ద ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను, జనగాం బస్ స్టాండ్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సూర్య నమస్కారాల విగ్రహాలను, బతుకమ్మ కుంటలో ఏర్పాటు చేసిన ఓపెన్ పార్క్, పంచతంత్ర పార్క్ అలాగే దయా నిలయం లో నిర్మించిన ఇంటిగ్రెటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ కి సంబందించిన తదితర ప్రారంభోత్సవాల పనులని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలను చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డివో గోపిరామ్, ఆర్ అండ్ బి ఈ ఈ, మున్సిపల్ కమిషనర్, డి ఈ, ఏ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్నకి ఘనంగా స్వాగతం

భూపాలపల్లి, జనవరి 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి మేడారం సమ్మక్ సారలమ్మ జాతరకు వచ్చిన సందర్భంగా టిఆర్పి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలతో, పూలమాలలతో తీన్మార్ మల్లన్నని ఆహ్వానించి జాతర ప్రాంగణంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా స్వాగతం తెలిపారు. అనంతరం మల్లన్న సమ్మక్ సారలమ్మ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుల సాగర్ టిఆర్పి జిల్లా ఉప అధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సామల శ్రీలత సంతోష్ మళ్ళల శ్రీకాంత్ ఇనుగాల ప్రణీత్ మామిడి శ్రీకాంత్ సాయి మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జిల్లా, జనవరి 22 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించేలా అన్ని స్థాయిల అధికారులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో పదో తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థుల ఫలితాల మెరుగుదలపై ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది పదో తరగతి ఫలితాలను పాఠశాలల వారీగా సమీక్షించి, ప్రస్తుత విద్యా సంవత్సరంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమని, ఈ నేపథ్యంలో ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులతో పునశ్చరణ తరగతులు నిర్వహించడం, విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో బోధించడం, స్లిప్ టెస్టులు నిర్వహించి వారి అభ్యాస స్థాయిని మెరుగుపరచాలని ఆదేశించారు. ఆంగ్ల భాషలో విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడేలా, రాసేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న స్టూడెంట్ వెల్నెస్ ప్రోగ్రాంను సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడాలని తెలిపారు. 9వ, 10వ తరగతులు చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రాథమిక స్థాయిలో అమలవుతున్న ఎన్‌రిచ్ ఇంగ్లీష్ ప్రోగ్రాంను సమర్థంగా నిర్వహించి, విద్యార్థులు ఆంగ్లంలో ప్రావీణ్యం సాధించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ గత ఏడాది పదో తరగతి ఫలితాలు, పాఠశాలల వారీ విద్యార్థుల సంఖ్య, ప్రస్తుత విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థుల వివరాలు, సబ్జెక్టుల వారీగా బోధనా పురోగతిపై సమగ్ర నివేదికను అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కంట్రోలర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ శ్రీమతి భువనేశ్వరి, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ, జిసిడివో సునీత, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మహేష్, ఏఎస్సీ రఘుచంద్రారావు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వర్ణం గల మచ్చలు ఉంటే ప్రాథమిక వైద్యాధికారిని సంప్రదించాలి



మహబూబాబాద్, జనవరి 22 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆదేశానుసారం బుధవారం గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ కంబాలపల్లి గ్రామపంచాయతీ కోయగూడెం ఆమ్లెట్ విలేజ్ శుద్ధ రేవు నందు నిర్వహించిన మెడికల్ క్యాంపులో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ స్పర్శ లేని రాగి వర్ణం గల మచ్చలు ఉన్నట్లయితే దగ్గరలోని ప్రాథమిక వైద్యాధికారిని సంప్రదించాలని, చర్మ వ్యాధులు, సుఖ వ్యాధుల మరియు సాధారణ జబ్బులు దీర్ఘకాలిక జబ్బుల పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్మ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ అర్జున్. గంధంపల్లి. పి హెచ్ సి.డాక్టర్ ఉస్మాన్ జిల్లాపారామెడికల్ ఆఫీసర్ అంగిడి మల్లయ్య డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాల్యా నాయక్, డిప్యూటీ ఆఫీసర్.డాక్టర్ మధుపాక ఎల్లయ్య,ఎమ్మెల్ హెచ్ పి వెన్నెల కావేరి శ్వేత. సూపర్వైజర్ కృష్ణ చైతన్య. హెల్త్ అసిస్టెంట్ ఉపేంద్ర బాయ్. ఐ సి టి సి మానస,మధు ఆశా కార్యకర్తలు ఈశ్వరి. లలిత. సీతమ్మ, భద్రమ్మ, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించాలి




మహబూబాబాద్ జిల్లా, జనవరి 22 (తీన్మార్ న్యూస్): రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పిల్లలకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన జిల్లా విద్యాధికారి




మహబూబాబాద్, జనవరి 22 (తీన్మార్ న్యూస్): గురువారం నాడు మహబూబాబాద్ జిల్లా విద్యాధికారి వి.రాజేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ల చేతుల మీదుగా పిఆర్టియు తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం కుల గణన సర్వే చేసిన ఎన్యూమ్యూరేటర్ ల పారితోషకం విడుదలలో జాప్యం ఎక్కడ అని డి ఈ ఓని అడగగా సి పి.ఓ దగ్గర పెండింగ్ లో ఉందని బదులిచ్చారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలో ఎన్యూమరేటర్ ల పారితోషకం విడుదలైన కూడా మహబూబాబాద్ జిల్లాలోనే ఎందుకు జాప్యం అవుతుందొ తెలియదని, త్వరగా నిధులు విడుదల చేసి,డైరెక్ట్ గా అకౌంట్ లోనే జమ చేయాలని,ఇందుకోసం గతంలో ఎన్యూమరేటర్స్ వ్యక్తిగత బ్యాంకు ఖాత వివరాలు సేకరించడం జరిగిందని అన్నారు. ఇంకా ఏమైనా పెండింగ్ ఉపాధ్యాయ సమస్యలు ఉంటే త్వరగా పరిష్కారం చేయాలని కోరగా డి ఈ ఓ సానుకూలంగా స్పందించారని అన్నారు. జిల్లాలో అన్ని సంఘాల సమన్వయం అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోడ రాంజీ నాయక్, ప్రధాన కార్యదర్శి జన్ను రాజమౌళి లు పాల్గొన్నారు.

# ప్రపంచం చూసే మహా జాతర
# మన మేడారం



ములుగు, జనవరి 22 (తీన్మార్ న్యూస్): అడవుల్లో పుట్టిన ఒక గిరిజన మహిళ పోరాటం తరతరాల విశ్వాసంగా మారింది. రాజ్యాధికారం, దోపిడీకి ఎదిరించిన సమ్మక్క త్యాగమే నేడు ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన ఆధ్యాత్మిక సమాగమంగా మారింది. అదే సమ్మక్క--సారలమ్మ మేడారం జాతర. ఇది కేవలం ఒక పండుగ కాదు గిరిజన ఆత్మగౌరవానికి నిలువెత్తు సాక్ష్యం. కాకతీయుల కాలంలో కోయ గిరిజన సమాజానికి చెందిన సమ్మక్క సామంతుల అన్యాయానికి ఎదిరించి పోరాడింది. ఆ పోరాటంలో ఆమె అడవుల్లో అంతర్ధానమైందన్న విశ్వాసమే దేవతారూప ఆరాధనకు నాంది పలికింది. సమ్మక్క కుమార్తె సారలమ్మ కుమారుడు జంపన్న కూడా తల్లి బాటలోనే ప్రజల కోసం పోరాడి వీరమరణం పొందరని గిరిజన కథనం. అందుకే మేడారంలో విగ్రహాలు ఉండవు గద్దెలే దేవతల నివాసాలు. వేదమంత్రాలు ఉండవు గిరిజన సంప్రదాయాలే పూజలు. బెల్లం నైవేద్యం, కుంకుమ--పసుపు, కోళ్ల బలి, వెదురు గద్దెలు ఇవే మేడారం జాతర ప్రత్యేకతలు. రెండేళ్లకోసారి జరిగే ఈ జాతరలో లక్షల కాదౌ కోట్ల మంది భక్తులు పాల్గొంటున్నారు. అడవుల్లో మొదలైన ఆరాధన నేడు దేశవ్యాప్తంగా గిరిజన సంస్కృతికి గుర్తింపుగా నిలిచింది. కేవలం తెలుగు రాష్ట్రలే కాకుండ, ఛత్తీస్గర్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా వంటి చుట్టుపక్కల రాష్ట్రల నుండి లక్షల్లో భక్తులు ప్రతి రెండేండ్లకు ఇక్కడికి చేరుకొని తమ కోరికలు తీర్చమని వనదేవతలకి తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఇంతటి గొప్ప జాతర కి 1996 లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగ హోదా ని కల్పించింది. ఈ సంవత్సరం జరిగే జాతర కి గతంలో ఎప్పుడు లేనంతగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 251 కోట్లని కేటాయించి మాస్టర్ ప్లాన్ ద్వారా జాతర గద్దెల ప్రాంగనాన్ని ఆధునీకరించింది. కొన్ని వందల సంవత్సరాలు మాన్నికగా ఉండేలాల పూర్తి రాతి కట్టడాలతో ఈసారి మేడారం జాతర భక్తులకి కనువిందు చేయనుంది. రాతి కట్టడాలపై చిత్రీకరించిన ఆదివాసీ సంస్కృతికి చెందిన బొమ్మలు గిరిజన జాతి ఆచరాలకి అద్దంపడుతున్నాయి. గత జాతరకి 2 కోట్ల మంది భక్తులు రాగా ఈసారి 3 కోట్ల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు చెందిన పణులని దాదాపు 6 నెలల ముందే ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాక మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు పంచాయత్ రాజ్ శాక మంత్రి సీతక్క పర్యవేక్షణ లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సారధ్యంలో ఈసారి మేడారం పనులు తుది మెరుగులు దిద్దుకుంటుంది.

### 2026 మహా జాతర పిలుస్తుంది

జనవరి 28 వ తేదీ సాయంత్రం 6 గంటలకు కన్నెపల్లి నుంచి పూజారులు సారలమ్మను, కొండాయి నుంచి గోవింద రాజు, పునుగొండ్ల నుంచి పగిడిద్ద రాజులను గద్దెపైకి తీసుకురావడంతో జాతర ప్రారంభం అవుతుందని,

### జనవరి 29 వ తేదీ

సాయంత్రం 6 గంటలకు చిలకల గుట్ట నుంచి సమ్మక్క తల్లి గద్దెల పై రాక

### జనవరి 30వ తేదీ

వన దేవతలకు భక్తులు మొక్కులు,

### జనవరి 31 వ తేదీ

సాయంత్రం 6 గంటలకు సమ్మక్క, సారలమ్మ దేవతలు, గోవింద రాజు, పగిడిద్ద రాజు వన దేవతలు వన ప్రవేశంతో జాతర ముగింపు.

### మేడారం జాతర 2026 మీకోసం సిద్ధమైంది ఇలా

ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీ ఆధ్యాత్మిక సమాగమంగా గుర్తింపు పొందిన శ్రీ సమ్మక్క--సారలమ్మ మేడారం జాతర--2026ను విజయవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. ఈ ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు జరిగే జాతరకు సుమారు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా ఉండటంతో, జాతర



నిర్వహణను సాధారణ పండుగగా కాకుండా ఒక మహా పరిపాలనా కార్యాచరణగా రూపొందించారు. భక్తుల రాకపోకలు, భద్రత, మౌలిక వసతులు, వైద్య సేవలు, పరిశుభ్రత వంటి అంశాల్లో ఎక్కడా లోటు లేకుండా చూడాలనే లక్ష్యంతో మొత్తం 21 శాఖలను భాగస్వాములుగా చేసుకుని సమన్వయ చర్యలు కొనసాగుతున్నాయి. జాతర ప్రాంతాన్ని 8 పరిపాలనా జోన్లు, 42 సెక్టార్లుగా విభజించి ప్రతి జోన్□కు జిల్లా స్థాయి అధికారిని జోనల్ అధికారిగా, ప్రతి సెక్టార్□కు మండల స్థాయి అధికారిని నియమించారు. జాతర కాలంతో పాటు ముందస్తు ఏర్పాట్లు, అనంతర నిర్వహణను దృష్టిలో పెట్టుకుని మొత్తం 42,027 మంది సిబ్బందిని విధుల్లోకి దింపారు. ఇందులో జాతర ప్రధాన నాలుగు రోజుల్లోనే 30,904 మంది అధికారులు, సిబ్బంది సేవలందించనున్నారు. భారీగా భక్తులు తరలివచ్చే నేపథ్యంలో రహదారులు, పార్కింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. జాతీయ రహదారులు, ఆర్అండ్బీ, పంచాయతీరాజ్ శాఖల పరిధిలో మొత్తం 525 రహదారి సంబంధిత సమస్యలను గుర్తించి అన్ని సమస్యలకు పరిష్కారం చూపారు. మొత్తం 49 రహదారుల్లో మరమ్మతులు, విస్తరణ పనులు చేపట్టగా, 10 కొత్త రహదారులు, 3 కొత్త కల్వర్టులు నిర్మించారు. వాహనాల నియంత్రణ కోసం ఏకదిశ, ద్విదిశ రూట్లను స్పష్టంగా గుర్తించి ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక అమలు చేస్తున్నారు.

పార్కింగ్ అవసరాల కోసం మొత్తం 42 ప్రదేశాల్లో 1,418 ఎకరాల విస్తీర్ణాన్ని గుర్తించారు. ఇందులో 235 ఎకరాలు అటవీ శాఖ పరిధిలో, 1,183 ఎకరాలు గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్నాయి. కొన్ని చోట్ల పంట కోత ఆలస్యం, నీటి ముంపు వంటి సమస్యలు ఎదురైనా, సంబంధిత శాఖలు రైతులతో సమన్వయం చేసుకుంటూ పార్కింగ్ ఏర్పాట్లు పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాయి.రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో జాతర పనుల కోసం రూ.202.70 కోట్ల వ్యయంతో 24 ప్రధాన పనులు చేపట్టారు. గద్దెల పునర్నిర్మాణం, నాలుగు లైన్ల రహదారుల అభివృద్ధి, ప్రధాన జంక్షన్ల సుందరీకరణ, హెలిప్యాడ్ల మరమ్మతులు వంటి కీలక పనులు ఇందులో ఉన్నాయి. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా 84 పనులు చేపట్టగా, వీటి వ్యయం రూ.53.21 కోట్లుగా ఉంది. రహదారి మరమ్మతులు, క్యూ లైన్ షెడ్లు, సుందరీకరణ పనులు ఉన్నవి . గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పార్కింగ్ అభివృద్ధి, గిరిజన మ్యూజియం మరమ్మతులు వంటి పనులు కూడా పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించడంలో మిషన్ భగీరథ కీలక పాత్ర పోషిస్తోంది. జాతర ప్రాంతంలో 517 బోట్స్ కేంద్రాలు, 47 సిస్టర్న్లు, 312 ట్యాపులు, 10 చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 5,700 మరుగుదొడ్లు, 285 టాయిలెట్ బ్లాకులు సిద్ధం చేస్తున్నారు.

విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడటానికి టీజీఎన్పీడీసీఎల్ విస్తృత చర్యలు చేపట్టింది. జాతర ప్రాంతంలో 911 విద్యుత్ స్థంభాలు, 196 ట్రాన్స్ఫార్మర్లు, 65.75 కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా మొబైల్ కమ్యూనికేషన్ కోసం 60 సెల్ టవర్లు, 33 సెల్ ఆన్ వీల్స్, 450 వీఎచ్ఎఫ్ సెట్లు ఏర్పాటు చేసి అన్ని ప్రధాన నెట్వర్క్ల ద్వారా పూర్తి కవరేజ్ కల్పించారు.

రవాణా కోసం టీజీఎస్ఆర్టీసీ ఈసారి చరిత్రలోనే అతిపెద్ద ప్రణాళికను సిద్ధం చేసింది. మొత్తం 4,000 బస్సులు, 51,000 ట్రిప్పులు నడపాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఈ సారి సుమారు ఇరవై లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగించుకునే అవకాశం ఉందని ఆధికారులు అంచనా వేస్తున్నారు. వైద్య సేవల పరంగా 5,192 మంది వైద్య సిబ్బందితో పాటు 108 అంబులెన్సులు, 40 బైక్ అంబులెన్సులు అందుబాటులో ఉంచుతున్నారు. అగ్నిమాపక భద్రత కోసం 15 ఫైర్ ఇంజిన్లు, 268 మంది ఫైర్ సిబ్బంది, జంపన్నవాగులో భద్రత కోసం 210 మంది ఈతగాళ్లు, SDRF బృందాలను మోహరించారు.

భక్తుల సౌకర్యం, భద్రత, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ సమగ్రంగా నిర్వహించేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగిస్తోంది. అన్ని శాఖల సమన్వయం, కాలపరిమితిలో పనుల పూర్తి లక్ష్యంతో ఈ మహా జాతరను మరోసారి ప్రపంచ స్థాయిలో ఆదర్శంగా నిలపాలనే దిశగా పాలన ముందుకు సాగుతోంది.

### మేడారం జాతర- డిజిటల్ జాతర

భక్తుల సౌకర్యమే లక్ష్యంగా మేడారం జాతర--2026కు ఈసారి తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ టెక్నాలజీకి పెద్దపీట వేసింది. లక్షలాది కాదౌ కోట్లాది మంది భక్తులు తరలివచ్చే మహాజాతరలో సమాచార లోటు లేకుండా చూడాలనే ఉద్దేశంతో "medaramjathara2026" పేరుతో ప్రత్యేక మొబైల్ యాప్ను ప్రారంభించడంతో పాటు medaramjathara2026.com అనే అధికారిక వెబ్సైట్ని ప్రారంభించింది, అదే విధంగా ప్రత్యేకంగా My Medaram Whatsapp చాట్బాట్ను కూడా అందుబాటులోకి తెచ్చింది. ఈ చాట్బాట్ను వినియోగించుకోవలంటే భక్తులు 7658912300 నెంబర్ని తమ ఫోన్ లో సేవ్ చేసి Whatsappలో Hi అని టైపు చేయడం ద్వారా ఈ సేవలు వాడుకోవచ్చు, చాట్బాట్ సేవలు ఆంగ్లము మరియు తెలుగులో అందుబాటులో ఉండేలా అధికారులు దీనిని తయారు చేశారు. మేడారం జాతర యాప్లో భక్తులకు అవసరమైన అన్ని సేవలను ఒక్క క్లిక్తో అందించేలా రూపకల్పన చేశారు. పరిసర వైద్య శిబిరాలు, 108 మరియు బైక్ అంబులెన్సుల లొకేషన్లు, మిస్సింగ్ పర్సన్స్ క్యాంపులు, టాయిలెట్లు, పార్కింగ్ ప్రదేశాలు, తాగునీటి చలివేంద్రాలు, బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ వంటి కీలక సదుపాయాల వివరాలు స్పష్టంగా చూపిస్తున్నారు. దేవతల గద్దెల చలనం, ఆలయ స్థానం, ప్రధాన ల్యాండ్మార్కులు మ్యాప్ రూపంలో అందుబాటులో ఉండటంతో భక్తులు దారితప్పే పరిస్థితి లేకుండా ఏర్పాట్లు చేశారు.

భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ యాప్లో ప్రత్యేక సేఫ్టీ మాడ్యూల్ను రూపొందించారు. అత్యవసర పరిస్థితుల్లో ఒక్క బటన్ నొక్కగానే సహాయం కోరే ఌూ అలర్ట్, సంఘటనల నివేదిక, ఫిర్యాదుల నమోదు, తప్పిపోయిన వ్యక్తుల సమాచారం, మిస్సింగ్ కేసుల వివరాలు వంటి అంశాలను ఒకే చోట పొందుపరిచారు. ప్రత్యేక హెల్ప్డెస్క్ ద్వారా భక్తులకు తక్షణ మార్గనిర్దేశం అందేలా వ్యవస్థను సిద్ధం చేశారు.

ఇక medaram2026 వెబ్సైట్ మరియు చాట్బాట్ జాతర తేదీలు, సేవల లొకేషన్లు, రవాణా సూచనలు, అత్యవసర సహాయ వివరాలపై భక్తులు అడిగే ప్రశ్నలకు చాట్బాట్ వెంటనే సమాధానాలు ఇస్తోంది. అధికారిక సమాచారమే అందేలా ఈ వేదికలను రూపొందించడంతో వదంతులు, అపోహలకు తావు లేకుండా చేయాలనే ఉద్దేశం తో దీనిని తయారు చేశారు.

మేడారం జాతర--2026ను సంప్రదాయ విశ్వాసంతో పాటు ఆధునిక సాంకేతికతని మేళవించి మహా నిర్వహణగా నిలిపేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. భక్తుల అరచేతిలోనే జాతర సమాచారాన్ని ఉంచేలా రూపొందించిన ఈ యాప్, వెబ్సైట్, చాట్బాట్లు సారి మేడారాన్ని నిజంగా ఒక డిజిటల్ మహాజాతరగ మార్చానున్నాయి.

### ప్లాస్టిక్ రహిత మేడారం మనందరి లక్ష్యం - అరణ్యమే ఆలయం.. ప్రకృతే దేవత

శ్రీ సమ్మక్క--సారలమ్మ మహాజాతర అనేది కేవలం ఒక ఆధ్యాత్మిక సమాగమం కాదు. అది అరణ్యంతో మమేకమైన దేవతా విశ్వాసం, ప్రకృతితో అనుబంధమైన ఆదివాసీ జీవన తత్వం. గుడి గోపురాల కంటే అడవులే పవిత్రమన్న భావనతో, శిల్పాల కంటే వనదేవతలే ప్రధానమన్న ఆలోచనతో మేడారం జాతర శతాబ్దాలుగా కొనసాగుతోంది.మేడారం అడవులు కోయా గిరిజన తెగకు చెందిన సాంప్రదాయ వైద్య జ్ఞానానికి అమూల్యమైన భాండాగారంలాంటివని చర్మవ్యాధుల నుంచి మధుమేహం వరకు వివిధ రుగ్మతలకు చికిత్స చేయడానికి కోయా గిరిజనులు ఉపయోగించే 96కి పైగా ఔషధ వృక్ష జాతులను ఈ అడవులు నిలయంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు .ఆదివాసీ విశ్వాసంలో " అడవి నాశనం అయితే దేవతలు కోపిస్తారు " అనే భావన ఉంది. ఈ నేపథ్యంలో, ప్లాస్టిక్ వంటి సహజ విరుద్ధ పదార్థాలు మేడారం పరిసరాల్లోకి రావడం ఒక అసహజ పరిణామంగా ఆదివాసీ పెద్దలు భావిస్తారు. సమ్మక్క--సారలమ్మ దేవతలు అరణ్యాల్లో నివసించే వనదేవతలు. వారి గద్దెలు కూడా అటవీ మధ్యనే ఉన్నాయి. జంపన్న వాగు, వెదురు అడవులు, మహువా (ఇప్ప) చెట్లు, సహజ నేల --- ఇవే మేడారం ఆలయ నిర్మాణ శిల్పాలు. ఈ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈసారి మేడారం జాతరను ప్లాస్టిక్ రహితంగా నిర్వహించాలన్న పిలుపు సహజంగానే రూపుదిద్దుకుంటోంది. దేవతల స్వరూపం--ప్రకృతి మధ్య ఉన్న అంతర్గత సంబంధమే ఈ మేడారం జాతరని, ఇటువంటి విలువైన మేడారం ప్రకృతిని కపడుకోవాల్సిన అవసరం ఉందని పంచాయతీ రాజ్, స్త్రీ--శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రజలకు పిలుపునిచ్చారు.

# మేడారం పరిరక్షణే ధ్యేయం

## 22 భాషల భారీ బ్యానర్తో వినూత్న అవగాహన ర్యాలీ

హనుమకొండ, జనవరి 22 (తీన్మార్ న్యూస్): హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో మేడారం పరిరక్షణ కోసం 22 భాషల భారీ బ్యానర్□తో నిర్వహించిన వినూత్న అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, సామాజిక వేత్తలు ఇ.వి. శ్రీనివాస్ రావు, డాక్టర్ సి.హెచ్. భద్ర తదితరులు. మేడారం మహాజాతర పవిత్రతను, అక్కడి అటవీ సంపదను పరిరక్షించడమే లక్ష్యంగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ అవగాహన ర్యాలీతో పాటు ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కోసం భారత రాజ్యాంగం గుర్తించిన 22 భాషల్లో రూపొందించిన భారీ క్లాత్ బ్యానర్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ రహిత మేడారం కోసం ఇచ్చిన సందేశం ప్రజలను ఆలోచింపజేసింది. ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి పాల్గొని, పర్యావరణ పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ తరహా వినూత్న కార్యక్రమాలను అభినందించారు. మేడారం వంటి పవిత్ర ప్రాంతాల్లో ప్రజల సహకారంతోనే ప్లాస్టిక్ నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత మేడారం జాతరకు పిలుపు. ఈ నెల 28 నుండి 31 వరకు ములుగు జిల్లా తాడువాయి మండలంలో జరగనున్న ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం




సమ్మక్క--సారలమ్మ జాతరను పూర్తిగా ప్లాస్టిక్ రహిత జాతరగా మార్చాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని సామాజికవేత్త, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు మరియు ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యదర్శి సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అడవిని, అటవీ జీవ వైవిధ్యాన్ని కాపాడాలని, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు అడవిలో వదిలివేయకూడదని కోరారు.

అంతర్జాతీయ గుర్తింపు దిశగా ప్రయత్నం. ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సి.హెచ్. భద్ర మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా మా సంస్థ మేడారంలో ప్లాస్టిక్ నియంత్రణ కోసం నిరంతరం పనిచేస్తోంది. ఈసారి జాతరకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో, పర్యావరణానికి హాని చేయని వస్త్రంతో 22 భాషల్లో నినాదాలు రాసిన భారీ బ్యానర్ను రూపొందించాం. ఇది చరిత్రలో నిలిచిపోతుంది అని అన్నారు.

### కోట్లాది ప్లాస్టిక్ వ్యర్థాలతో మేడారానికి ముప్పు

ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈసారి జాతరకు సుమారు 2.5 నుంచి 3 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఒక్కొక్కరు సగటున 10--20 ప్లాస్టిక్ కవర్లు లేదా బాటిళ్లు వాడితే, 10 నుంచి 15 కోట్ల ప్లాస్టిక్ వ్యర్థాలు అడవిలో చేరే ప్రమాదం ఉంది. ఇది మేడారం అడవిని కాలుష్య కాసారంగా మారుస్తుంది. భక్తులు బాధ్యతగా ప్లాస్టిక్ను త్యజించి అడవి తల్లిని కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది అని ఆవేదన వ్యక్తం చేశారు.

### విద్యార్థుల నినాదాలతో మారుమోగిన ప్రాంతం

ఈ ర్యాలీలో కాకతీయ పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవ్ మేడారం -- క్లీన్ మేడారం -- గ్రీన్ మేడారం అంటూ నినాదాలు చేయగా, ఆ ప్రాంతమంతా పర్యావరణ సందేశంతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పిట్టల వెంకన్న, ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ పటేల్, జాతీయ యువజన కార్యదర్శి సుమెర్, కాంగ్రెస్ నాయకులు ఏనుగుల రాంప్రసాద్, దయాప్రసాద్, జనగామ జిల్లా అధ్యక్షుడు నీలం యువరాజ్, రోషన్ గైక్వాడ్, బాగడి రమేష్, అనికేత్, సంస్థ అంబాసిడర్ అద్విత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



గణపురం, జనవరి 22 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి నియోజకవర్గం చెల్పూర్ గ్రామ వాస్తవ్యులు వేముల శ్రీను రమ్య సోదరుడు వేముల రాజు రవళి కుమార్తె నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వధించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం



ములుగు జిల్లా, జనవరి 22 (తీన్మార్ న్యూస్): జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా కేంద్రంలో గల విద్యాశాఖ కార్యాలయంలో మరియు జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో రోడ్డు భద్రత పట్ల ట్రాఫిక్ నియమాల గురించి వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో వ్యాసరచన మరియు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ గారి ఫోటో ముద్రణతో కూడిన నోట్ బుక్స్ బహూకరించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో ములుగు జిల్లా రవాణా శాఖ అధికారులు బారాగాడి శ్రీనివాస్ వై వినోద్ రెడ్డి ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## రేగళ్ల, శేఖరం బంజర్ ఆరోగ్య కేంద్రాల తనిఖీ

**డీఎంహెచ్ఓ డా. తుకారాం రాథోడ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 22 (తీన్మార్ న్యూస్): గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శేఖరం బంజర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రమదానం -- సమిష్టి భోజనం కార్యక్రమాన్ని పరిశీలించారు. కేంద్ర పరిసరాల పరిశుభ్రత, వాడకం లేని పరికరాలను తొలగించిన విధానంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా శేఖరం బంజర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన మీటింగ్ హాల్ నిర్వహణపై సమీక్ష నిర్వహించి, అక్కడ జరుగుతున్న పనితీరును నిశితంగా పరిశీలించారు. అనంతరం జిల్లా కార్యాలయంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి, జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో డెమో నాగలక్ష్మి, డిపి ఎం ఓ మోహన్, డిపి యు సలితతో పాటు వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవరి 27 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు



న్యూ ఢిల్లీ, జనవరి 22 (తీన్మార్ న్యూస్): భారత పార్లమెంటులో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశాలు ఈ నెల జనవరి 27న ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల తొలిరోజున ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. అనంతరం ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో 2026-27 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 27న కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజూజి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరగనుంది. పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో నిర్వహించనున్న ఈ భేటీకి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ప్రభుత్వం ఆహ్వానించింది. రాబోయే బడ్జెట్ సెషన్‌లో ఉభయ సభల ముందుకు రానున్న కీలక బిల్లులు, శాసనసభ కార్యకలాపాలు, దేశాభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. కాగా బడ్జెట్ సమావేశాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగేందుకు ప్రతిపక్షాల సహకారాన్ని కోరడమే ఈ సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. సభలో ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే ఎజెండాను పార్టీలకు వివరించడంతో పాటు, ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం తమ సంసిద్ధతను వ్యక్తం చేయనుంది. దేశ ఆర్థిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టే తరుణంలో ఈ అఖిలపక్ష భేటీ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

# రమణన్న బస్తీబాట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు



భూపాలపల్లి, జనవరి 22 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు ఆకుదారివాడ, ఫకీర్ గడ్డలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆరఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మున్సిపాలిటీ విషయానికి వస్తే మనం అక్కడ కేవలం మాటలకే పరిమితం కాలేదు. మున్సిపాలిటీని తీసుకురావడం మాత్రమే కాదు 30వార్డులో అన్ని రోడ్లు, సైడ్రైన్ లు, సెంట్రల్ లైటింగ్ వంటి మెరుగైన వసతులు, ప్రతి ఇంటికి మంచినీటి వసతి తో పాటు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడం జరిగింది. కేసీఆర్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి మేడలు వంచి చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రం వచ్చిన తరువాత కేసీఆర్ మాటలతో కాదు పది సంవత్సరాల పాటు పాలించి తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా తీసుకెళ్లారు. సాగునీటి ప్రాజెక్టులు, రైతు సంక్షేమ పథకాలు, విద్యుత్, రహదారులు, పట్టణాలు, గ్రామాల అభివృద్ధి ఇలా ప్రతి రంగంలో తెలంగాణను ముందుకు నడిపించిన ఘనత కేసీఆర్ దే. ఈ రోజు ఎన్నికలు వచ్చే సరికి చీరలు ఇస్తాం, ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని, రోడ్లు వేస్తాం, దేవుడు గుళ్ళు కట్టిస్తామని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమే కొనసాగుతోంది. ఇటీవల మరీ దొంగ హామీలతో ప్రజల మధ్యకు వచ్చిన నాయకుడు, కేసీఆర్ 2,000 రూపాయల పెన్షన్ ఇస్తే, నేను 4,000 రూపాయల పెన్షన్ ఇస్తాను, అందుకే నాకు ఓటు వేయండి అని చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. టిడిపి పార్టీ నుండి వచ్చి అడ్డదారులో పదవులు చేపట్టిన రేవంత్ రెడ్డికి అసలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలే తెలియని పరిస్థితి కనిపిస్తోంది. నిన్నటివరకు టీడీపీ పార్టీలో ఉండి, అక్కడి నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన ఆయనకు తెలంగాణ ఉద్యమ చరిత్రపై అవగాహన ఉందా లేదా అనేది గుర్తేరగాలే. తెలంగాణ ఉద్యమ సమయంలో రమణారెడ్డి కాంగ్రెస్‌లో ఉండగానే తెలంగాణ వస్తుందని, ప్రజల మధ్య తిరుగుతూ ఉద్యమానికి పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం నిరంతరం పోరాటం చేశారు. కానీ తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులపై రైఫిల్ ఎక్కుపెట్టిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నాడంటే ఇది దురదృష్టకరం. తెలంగాణ ప్రజలు ఎవరు రాష్ట్రం కోసం నిజంగా త్యాగా లు చేశారో, ఎవరు అధికారానికి కోసం మాటలు మార్చుకుంటున్నారో బాగా తెలుసు. ప్రజలను మోసగించే రాజకీయాలను ఇకనైనా ఆపాలి. రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలపైన ప్రేమ లేదు ఆయన కుర్చీ మీద అపారమైన ప్రేమ ఉంది. అందుకే అభివృద్ధి చేసిన బిఆరఎస్ పార్టీని గెలిపిద్దాం, అబద్దాల పునాదులపై నిలిచిన కాంగ్రెస్ పార్టీని పునాదులు కదిలించాలి అంటే మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి మీ అందరి కోసం పనిచేసే బి ఆరఎస్ పార్టీ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## అభివృద్ధి పనులపైసంబంధిత అధికారులతో సమీక్ష



వరంగల్ జిల్లా, జనవరి 22 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, వైస్ ఛైర్పర్సన్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి జిల్లాలో పలు అభివృద్ధి పనులపైసంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్డు సంబంధించిన పెండింగ్ చెల్లింపులపై సమీక్షించి, సంబంధిత శాఖలు వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలన్నారు. రోడ్డు పనుల విషయంలో ఫేజ్--1లో పూర్తైన పనుల పురోగతిని పరిశీలించి, ఫేజ్--2లో రోడ్ల నిర్మాణానికి భూసేకరణకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న వరంగల్ బస్ స్టాండ్ పనుల పురోగతి సమీక్షించి పనుల్లో వేగం పెంచి నిర్ధేశిత గడువులోగా పూర్తిచేయాలన్నారు. ఉర్సు గుట్ట సుందరీకరణ పనులను, దామెర చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు వేగవంతం చేయాలని అన్నారు. పాకాల సరస్సులో కొనసాగుతున్న పనులపై సమీక్ష నిర్వహించి, మరింత అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఖిలా వరంగల్ లోని పురావస్తు మ్యూజియంలోని మౌలిక వసతులు, నిర్వహణ, సందర్శకుల సౌకర్యాలపై సమీక్షించి, పురావస్తు శాఖతో సమన్వయంతో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. పైడిపల్లి ప్రాంతంలోని సుందరికరుణ అంశాలపై కూడా సమీక్షించి, పెండింగ్ సమస్యలను పరిష్కరించి పురోగతి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు లో 5 ఎకరాల స్థలాన్ని కుడా కు అభివృద్ధి నిమిత్తం వెంటనే అప్పగించటకు చర్యలు చేపట్టాలని జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో వరంగల్ ఆర్డీవో సుమ కుడా సిపిఓ అజిత్ రెడ్డి, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ జోనల్ మేనేజర్ స్వామి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా సీఎం సహాయనిది పథకం



దామెర, జనవరి 22 (తీన్మార్ న్యూస్): గురువారం దామెర మరియు ఆత్మకూరు మండలాల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి మరియు కళ్యాణ లక్ష్మి ఑ షాది ముబారక్ చెక్కులను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దామెర మండల కేంద్రానికి చెందిన 56 మంది లబ్ధిదారులకు 56 లక్షల 6 వేల 496 రూ విలువగల కళ్యాణ లక్ష్మి఑ షాది ముబారక్ చెక్కులను మరియు 20 మంది లబ్ధిదారులకు 8 లక్షల 20వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసామన్నారు. అలాగే ఆత్మకూరు మండల కేంద్రంలోని 39 మంది లబ్ధిదారులకు 39 లక్షల 4 వేల 524 రూ విలువగల కళ్యాణ లక్ష్మి ఑ షాది ముబారక్ చెక్కులు మరియు 49 మంది లబ్ధిదారులకు 19 లక్షల 85 వేల 500 రూ విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత బిఆరఎస్ ప్రభుత్వ పాలకులు దనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

## రాబోయే రోజులు బీసీలవే

### ప్రజా ప్రభుత్వంలో వారికి పూర్తి న్యాయం : మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, జనవరి 22 (తీన్మార్ న్యూస్): ప్రజా ప్రభుత్వం బీసీలకు న్యాయం చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీ ముఖ్యమంత్రి అయ్యే టైంలో అవుతారని అన్నారు. మున్ముందు బీసీలకు చాలా అవకాశాలు వస్తాయని తెలిపారు. అవకాశం ఉన్న ప్రతీ చోట బీసీలకు పదవులు ఇస్తూ వెళ్తున్నామని చెప్పారు. కష్టపడి పనిచేస్తే ఎవరి వాటా వాళ్లకు వస్తుందని దీనిని ఎవరూ ఆపలేరని అన్నారు. రాబోయే రోజులు అన్నీ బీసీలవే అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు.



దేవుళ్ల పేరిట రాజకీయాలు దేశానికి మంచిది కాదని, కులం, మతం అనేవి మన పిల్లలకు భవిష్యత్తును తీసుకురావని మహేశ్ గౌడ్ అన్నారు. రాముడు, అంజనేయుడి పేరు చెప్పి బీజేపీ వాళ్లు ఓట్లు దండుకుంటున్నారని విమర్శించారు. నిజామాబాద్ ఎంపీ అర్వింద్ జై శ్రీరాం అని అనకుండా పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగాలన్నారు. ఆయన రాముని పేరు చెప్పడం తప్ప నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. దేవుళ్లతో రాజకీయాలను ముడిపెట్టవద్దని అన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను చేరుకోని కంపెనీల జోన్లు రద్దు

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశం



హైదరాబాద్, జనవరి 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం ఆశించిన స్థాయిలో లేదని, వెంటనే అక్కడ ఉన్నటువంటి ఆయిల్ పామ్ కంపెనీల జోన్లను రద్దు చేసి, ఆసక్తి కలిగిన ఇతర కంపెనీలకు ఇవ్వాలని అధికారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సూచించారు. గురువారం సచివాలయంలో టీజీ ఆయిల్ ఫెడ్, మార్క్ ఫెడ్, విత్తనోత్పత్తి సంస్థల అధికారులతో సంస్థల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేటాయించిన లక్ష్యాలను చేరుకోకపోవడంతో కరీంనగర్, ఆసిఫాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలలోని ప్రైవేట్ ఆయిల్ పామ్ కంపెనీలకు సంబంధించిన జోన్లను ఇప్పటికే రద్దు వాటిని ఆయిల్ ఫెడ్ సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. నిర్దిష్ట లక్ష్యాలను చేరుకోవడంలో ఆయిల్ ఫెడ్ సంస్థ కూడా విఫలమైతే ఆ సంస్థకు సంబంధించిన జోన్లను కూడా రద్దు చేస్తామన్నారు. ఆయిల్ పామ్ విస్తీర్ణాన్ని పెంచడమే ప్రభుత్వం ఉద్దేశ్యమని, అందుకోసం ఎలాంటి కఠిన నిర్ణయాలైన తీసుకుంటామన్నారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ త్వరితగతిన విస్తరణ కోసం అవసరమైన చోట అవుట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగులను చేర్చుకోవాలని ఆయిల్ ఫెడ్ ఎండీకి సూచించారు. అయిల్ పామ్ సాగుకు అవసరమైన పనిముట్లను వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగం చేయాలన్నారు.

### రైతులకు సాగు ఖర్చు ఆదా

దీంతో ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు సాగు ఖర్చు ఆదా అవుతుందని, రైతులు సాగు కోసం చేసే ఖర్చును తగ్గించడానికి అవసరమైన అన్ని అవకాశాలను పరిశీలించాలన్నారు. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ అనంతరం వచ్చే వ్యర్థాల నుండి ఉప ఉత్పత్తులను తయారుచేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కల్లూరుగూడం, బీచుపల్లిలోని ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ల పనులను వేగవంతం చేయాలన్నారు. ఆయిల్ పామ్ సాగులో దిగుబడి పెంచడం కోసం ఆయిల్ పామ్ రైతులకు ట్రైకోడర్మా, గానోడెర్మా నిరోధక బయో ఫర్టిలైజర్లు అయిన వీఎయం, మెగ్నీషియం, సల్ఫర్ మొదలైన వాటిని 50 శాతం సబ్సిడీతో రైతులకు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్ర సేవల కోసం కస్టమ్ హైరింగ్ సెంటర్లను పామ్ ఆయిల్ రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయిల్ ఫెడ్ ఎండీకి సూచించారు. ఆయిల్ పామ్ రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి పామ్ ఆయిల్‌పై ప్రస్తుతం ఉన్న దిగుమతి సుంకం 16.5 శాతం నుండి గతంలో మాదిరిగా 44 శాతానికి పెంచాలని కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, శివరాజ్ సింగ్ చౌహాన్ చపియూష్ గోయల్‌తో పాటు ప్రధాని మోడీకి కూడా లేఖ రాసినట్లు పేర్కొన్నారు.

### మొక్కజోన్న ధాన్యానికి టెండర్లు పిలిచి అమ్మకాలు చేపట్టాలి :

మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన జొన్న, మొక్కజొన్న ధాన్యానికి వెంటనే టెండర్లు పిలిచి అమ్మాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. ప్రొక్యూర్ మెంట్, సీడ్ వెరైటీలు, స్టోరేజీల నిర్వహణలకు సంబంధించి ఇంకా పాత పద్ధతులనే అవలంభిస్తున్నామని, పెరుగుతున్న సాంకేతికతను దృష్టిలో ఉంచుకొని కొత్త విధానాలను రూపొందించాలన్నారు. మార్క్ ఫెడ్ లాంటి సంస్థల ద్వారా కేవలం మన రాష్ట్రంలోనే ఇంత పెద్దమొత్తంలో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, రైతులకు నష్టం రావొద్దనే ఉద్దేశ్యంతేనే చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి కూడా నష్టం రాకుండా ప్రణాళికలు తయారుచేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములలో ఎక్కువ కాలం స్టోరేజీ చేయకుండా, పంట పాడవకముందే మంచి ధర రాగానే అమ్ముకోవాలన్నారు. విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా నాణ్యత కలిగిన అధిక దిగుబడి వచ్చే విత్తనాలను తయారుచేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని విత్తనాభివృద్ధి సంస్థ ఎండీకి సూచించారు. ప్రైవేట్ కంపెనీలకు ధీటుగా విత్తనాభివృద్ధి సంస్థ కూడా విత్తనాలను ఉత్పత్తి చేయాలన్నారు. సీజన్‌కు ముందే రైతు సాగుచేసే విస్తీర్ణాన్ని అంచనా వేసి, అందుకు అనుగుణంగా విత్తనాలను కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు విత్తనాభివృద్ధి సంస్థ తయారుచేసే విత్తనాలనే కొనుగోలు చేసేలా వారిలో నమ్మకం కల్పించాలని, అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేసుకొవాలన్నారు.

# తెలంగాణకు రెండో అమృత్ భారత్ రైలు

**నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ**

**చర్లపల్లి నుంచి కేరళ రాజధానికి నేరుగా సౌకర్యం**

**జనవరి 23న వర్చువల్‌గా జెండా ఊపనున్న ప్రధాని**



తెలంగాణ బ్యూరో, జనవరి 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణికులకు సేవలందించనుంది. 23 జనవరి 2026న దేశవ్యాప్తంగా నాలుగు అమృత్ ఎక్స్ ప్రెస్ రైళ్లను ప్రధానమంత్రి నరేంద్రమోడీ కేరళలోని తిరువనంతపురం నుంచి ఈ రైళ్లను జెండా ఊపి ప్రారంభించనున్నారు. తిరువనంతపురం నుంచి చర్లపల్లి వరకు ఈ అమృత భారత్ రైలు నడవనుంది. ఇప్పటికే చర్లపల్లి-ముజఫర్ పూర్ (బిహార్) మధ్య ఒక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలందిస్తుండగా ఇది తెలంగాణ రాష్ట్రానికి ఇది రెండోది. ఎక్కువదూరం ప్రయాణించే రైలు రూట్లలో ప్రయాణికులకు మరింత సులభతరమైన, సౌకర్యవంతమైన ప్రయాణం అందించే దిశగా ఈ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేకతను చాటుకుంటోంది.

### నల్గొండ, మిర్యాలగూడ మీదుగా

ఈ రైలు ప్రతి మంగళవారం 17041 నెంబరుతో ఈ నడిచే రైలు ఉదయం చర్లపల్లి నుంచి ఉదయం 7.15కు బయలుదేరి మరుసటి రోజు (బుధవారం) మధ్యాహ్నం 2.45కు తిరువనంతపురం చేరుకుంటుంది. అక్కడినుంచి 17042 నెంబరుతో బుధవారం సాయంత్రం 5.30కు బయలుదేరి గురువారం రాత్రి 11.30 గంటలకు చర్లపల్లికి చేరుకోనుంది. తెలంగాణలోని నల్గొండ, మిర్యాలగూడ, ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట.. తమిళనాడులోని తిరుత్తణి, కటపాడి,జోలార్ పెట్టయ్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూర్ కేరళలోని పాలక్కాడ్, త్రిస్సూర్, అలువా, ఎర్నాకులం టౌన్, కొట్టాయం, చంగన్‌సెర్రీ, తిరువల్ల, చెంగనూర్, మావెలికర, కాయంకుళం, కరునాగపల్లి, కొల్లాం, వర్కాల శివగిరి మీదుగా తిరువనంతపురం చేరుకుంటుంది. ప్రయాణికుల అవసరాలకు తగ్గట్లుగా ఈ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ఆధునిక పద్ధతుల్లో, స్వదేశీ సాంకేతికతతో డిజైన్ చేశారు. అందుబాటు ధరలకే వివిధ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. సుదూరమైన రూట్లలో ప్రయాణించే వారికి నాన్-ఏసీ ప్రయాణాన్ని సౌకర్యవంతమైన వసతులను అందించనున్నారు.

# రూపాయి @ 91.65

**డాలర్ మారకంలో ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పతనం.. రానున్న రోజుల్లో మరింత క్షీణించే చాన్స్**

ముంబై: మన ఆర్థిక పునాదులు యమ స్ట్రాంగ్ అని ప్రభుత్వం చెబుతునా.. ఆ ప్రభావం రూపాయి మారకం రేటుపై కనిపించడం లేదు. డాలర్‌తో రూపాయి మారకం రేటు రోజురోజుకీ దిగజారిపోతోంది. బుధవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం రేటు మరో ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పడిపోయింది. డాలర్ మారకంలో ఒక్కరోజే 68 పైసలు నష్టపోయి రూ.91.65 వద్ద ముగిసింది. గత ఏడాది నవంబరు 21 తర్వాత డాలర్‌తో రూపాయి విలువ ఒకేరోజు ఈ స్థాయిలో క్షీణించడం ఇదే మొదటిసారి. ఆ రోజు డాలర్‌తో రూపాయి మారకం రేటు 98 పైసలు నష్టపోయింది. బుధవారం ఇంట్రాడేలో ఒక దశలో రూపాయి మారకం రేటు 91.74 వరకు నష్టపోయింది. పెట్టుబడుల ప్రవాహంలో నెలకొన్న ఆటుపోట్లతో భారత్‌తో సహా అనేక వర్ధమాన దేశాల కరెన్సీలు ఈ పరిస్థితి ఎదుర్కొంటున్నట్టు కోటక్ మహీంద్రా ఏఎంసీ ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ విభాగం ప్రధాన అధికారి అభిషేక్ బైసెన్ చెప్పారు. ఈ నెలలో ఇప్పటి వరకు డాలర్‌తో రూపాయి మారకం రేటు 1.5 శాతం మేర క్షీణించింది. ప్రస్తుత ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల్లో డాలర్‌తో రూపాయి మారకం రేటు మరింత పతనమయ్యే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా.



### పతనానికి కారణాలు

గ్రీన్‌లాండ్‌పై అమెరికా-ఈయూ దేశాల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం, దేశీయ స్టాక్ మార్కెట్లో కొనసాగుతున్న బేర్ ఆపరేటర్ల పట్టు, ఎఫ్‌పీఐల అమ్మకాలు ఫారెక్స్ మార్కెట్లో రూపాయి మారకం రేటును కుంగదీస్తున్నాయి. రూపాయి మారకం రేటును నిలబెట్టేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) జోక్యం చేసుకోకపోవడం కూడా రూపాయి పతనానికి కారణంగా ఉంది. అయితే ఏదో ఒక ప్రధాన సానుకూల పరిణామం చోటు చేసుకోకపోతే డాలర్ మారంకంలో రూపాయి త్వరలోనే 92 మార్కును అధిగమించే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

### లాభమెంత.. నష్టమెంత..

రూపాయి పతనంతో బంగారం, వెండి, ముడి చమురు వంటి వస్తువుల దిగుమతులు మరింత భారం కానున్నాయి. విదేశాల్లో తమ పిల్లలను చదివించే తల్లిదండ్రులపైనా మరింత భారం పడనుంది. సీమ సరుకులు ఇష్టపడే వినియోగదారులపైనా అదనపు భారం తప్పదు. అయితే డాలర్‌తో రూపాయి మారకం రేటు పతనం, డీలాపడిన మన ఎగుమతులకు కొద్దో గొప్పో కలిసి రానుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఈ పరిణామం మన ఎగుమతులకు గుడ్డిలో మెల్లలా తోడ్పడనుంది

# సంక్షేమ పథకాలలో హైదరాబాద్ ముందంజలో ఉంచాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్




హైదరాబాద్, జనవరి 22 (తీన్మార్ న్యూస్): సంక్షేమ పథకాల అమలులో హైదరాబాద్ జిల్లాను ముందంజలో ఉంచాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధ్యక్షతన నిర్వహించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు, పురోగతిని మంత్రి సమీక్షించారు. జిల్లాలో సంక్షేమ పథకాల అమలు, పింఛన్లు, వృద్ధులు, దివ్యాంగులకు సంబంధించిన సంక్షేమం, 2బిహెచ్‌కే గృహాలు, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, విద్యా రంగం, రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లు, మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాలు, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి వంటి పథకాల అమలును ఈ సందర్భంగా మంత్రి సమీక్ష చేశారు. రవాణా, పట్టణ విస్తరణ, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్ సేఫ్టీ చర్యలు, నగరంలోని అన్ని ప్రాంతాలకు ఆర్టీసీ ప్రజా రవాణాను మరింత బలోపేతం చేయడం, కొత్త బస్ మార్గాల ప్రారంభం ద్వారా కనెక్టివిటీ మెరుగుపరచడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకం అమలు వంటి అంశాలను మంత్రి పరిశీలించారు. ఎలక్ట్రిక్ వాహనాలు ప్రోత్సాహం, ప్రజా ప్రదేశాలలో ఈవీ చార్జింగ్ మౌలిక వసతుల ఏర్పాటు విషయాలపై అమలు తీరును మంత్రి సమీక్షించారు. ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ కవరేజ్, లబ్ధిదారుల పరిధి, ఆసుపత్రుల నెట్‌వర్క్, బస్తీ దవాఖానాలు ప్రజారోగ్య సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై సంబంధిత వైద్యాధికారులు ఆయనకు వివరించారు. ఉపాధి, ఆర్థిక రంగాల పరంగా చేనేత, వస్త్ర పరిశ్రమలు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, సహకార సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, స్లమ్ స్థాయి సమాఖ్యలపై సమీక్ష చేపట్టారు. పర్యావరణం, కాలుష్య నియంత్రణ, గాలి నాణ్యత, భూగర్భ జల మట్టాలు, ఉద్యానవనం, పశుపోషణ, పశుసంవర్ధక సేవలు, మత్స్య, పాడి అభివృద్ధి, ఉచిత విద్యుత్ 200 యూనిట్ల సరఫరా, ప్రభుత్వ భూముల సంరక్షణ, మీ-సేవా కేంద్రాల ద్వారా సులభమైన పాలన, సేవల అందుబాటు, అగ్నిమాపక శాఖల సర్వీస్, బాల కార్మికులు, భిక్షాటన, న్యాయ కేసుల పరిష్కారం, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం అంశాలపై అధికారులను ప్రశ్నించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లా పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు నిబద్ధతతో కృషి చేయాలని సూచించారు. హైదరాబాద్ నగర స్వభావాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక విధానంతో ప్రణాళికలు రూపొందించి అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో జనాభా వృద్ధి, ఉపాధి కోసం వలసలు, సేవల ఆధారిత ఆర్థిక వ్యవస్థను పరిగణనలోకి తీసుకొని విద్య, ఆరోగ్యం, గృహాలు, రవాణా, భద్రత, ప్రజాసేవలను అధికారులు సమన్వయంతో కలిసి అమలు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు క్రీడాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడా కారులకు ప్రత్యేక తర్ఫీదు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో కలసి పనిచేసి అర్హులైన వారికి పథకాలను అందించాలని పొన్నం సూచించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకై ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని రోడ్ సేఫ్టీ పై ప్రతిజ్ఞ చేశారు.

# కస్టమర్లకు బిగ్ అలర్ట్.. బ్యాంకులకు వరుస సెలవులు




కొత్త ఏడాది ప్రారంభమైంది. జనవరి మాసంలో ఏదైనా వస్తువులు కొనుగోలు చేయాలంటే.. సంక్రాంతి పండగకు ఊరు వెళ్లి వచ్చిన తర్వాత చూసుకోవచ్చని పలువురు భావించారు. అలా ఊరు వెళ్లి వచ్చిన వారు.. మళ్లీ స్వస్థలాలకు చేరుకున్నారు. పనుల్లో నిమగ్నమై వస్తువుల కొనుగోలును వాయిదా వేశారు. అలాంటి వారు వెంటనే అలర్ట్ కావాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే.. బ్యాంకులకు వరుసగా నాలుగు రోజులు సెలవులు రానున్నాయి.

జనవరి 24 నుంచి 27వ తేదీ వరకు వరుసగా.. బ్యాంకులు మూతపడనున్నాయి. ఇంకా వివరంగా చెప్పాలంటే.. జనవరి 24న నాలుగో శనివారం, 25న ఆదివారం, 26న గణతంత్ర దినోత్సవం, 27న సమ్మె కారణంగా బ్యాంకులు బంద్. ఈ నేపథ్యంలో.. ఆర్థిక లావాదేవీల నిమిత్తం వినియోగదారులు కాస్త అలర్టై.. బ్యాంక్ పనులను చూసుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

24 నుంచి 26వ వరకు బ్యాంకు సెలవులంటే ఓకే.. కానీ 27న బ్యాంకుల బంద్ ఎందుకనే ప్రశ్న సర్వత్రా ఉత్పన్నమవుతోంది. తమకు వారంలో.. ఐదు పనిదినాలు కల్పించాలని బ్యాంక్ సిబ్బంది కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు. అందులో భాగంగా ఆరోజున దేశవ్యాప్తంగా బ్యాంక్‌ల బంద్‌కు పిలుపునిచ్చాయి బ్యాంకింగ్ సంఘాలు. ఈ విషయమై గతంలోనే బ్యాంక్ ఉద్యోగులు పలుమార్లు సమ్మె చేపట్టారు. అప్పట్లో ఈ అంశంపై చర్చలు జరిగినా.. వారి డిమాండ్ మాత్రం నేటికీ నెరవేరలేదు. ఈ నేపథ్యంలోనే మంగళవారం మరోసారి సమ్మెకు దిగనున్నారు.

మరోవైపు.. విదేశీ మారక ద్రవ్య మార్కెట్, ద్రవ్య మార్కెట్, స్టాక్ ఎక్స్ఛేంజీలు శనివారాల్లో పని చేయవు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు సైతం శనివారం పని చేయవు. ఈ నేపథ్యంలో బ్యాంకులు.. వారంలో ఐదు రోజులు పని దినాలను ఎందుకు అమలు చేయవని కేంద్రాన్ని యుఎఫ్‌బీయూ(యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్) సూటిగా ప్రశ్నిస్తోంది.

# చరిత్ర సృష్టించిన సింధు



- 500 విజయాల మైలురాయిని అందుకున్న తొలి భారత షట్లర్
- ఇండోనేసియా మాస్టర్స్‌లో ఘనత

భారత స్టార్ షట్లర్ పీవీ సింధు అరుదైన రికార్డు సృష్టించింది. అంతర్జాతీయ కెరీర్‌లో మొత్తం 500 మ్యాచ్‌ల్లో విజయాలు సాధించింది. ఇండోనేషియా మాస్టర్స్ 2026లో భాగంగా డెన్మార్క్ క్రీడాకారిణి లైన్ హోజ్‌మార్క్‌ను వరుస సెట్లలో ఓడించి ఈ ఘనతను సొంతం చేసుకుంది. బ్యాడ్మింటన్ చరిత్రలో మహిళల సింగిల్స్‌లో ఇప్పటి వరకు ఈ రికార్డును ఐదుగురు మాత్రమే అందుకున్నారు. ఇప్పుడు ఆరో ప్లేయర్‌గా సింధు నిలిచింది. భారత్ తరఫున ఈ ఘనత నెలకొల్పింది సింధునే. కాగా, ఇండోనేషియా మాస్టర్స్‌లో తాజాగా జరిగిన ప్రీ క్వార్టర్స్‌లో లైన్ హోజ్‌మార్క్‌ను ఎదుర్కొన్న సింధు 21-19, 21-18 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించింది. గేమ్?లో తొలి నుంచీ ఆధిపత్యం ప్రదర్శించిన సింధు, ప్రత్యర్థిని రెండు సెట్లలో చిత్తు చేసింది. దీంతో 43 నిమిషాల్లో ఆట ముగిసింది. కాగా, లైన్ హోజ్‌మార్క్‌ను సింధు ఇప్పటిదాకా ఆరుసార్లు ఢీ కొట్టగా, అందులో అత్యధికంగా ఐదుసార్లు ఆమెపై నెగ్గడం విశేషం. తాజా విజయంతో సింధు క్వార్టర్ ఫైనల్స్?కు దూసుకెళ్లింది.

క్వార్టర్స్?లో చైనా టాప్ సీడ్, వరల్డ్ నెం.4 చెన్ యూఫీతో సింధు తలపడనుంది. ఇప్పటిదాకా సింధు- యూఫీ ఓవరాల్‌గా 13సార్లు ఢీ కొట్టారు. ఈ ముఖాముఖి పోరులో 7-6 తో చైనా యూఫీ స్వల్ప ఆధిక్యంలో కొనసాగుతోంది. చివరిసారిగా ఈ చైనా క్రీడాకారిణిపై సింధు 2019లో విజయం సాధించింది. ఇప్పుడు మరోసారి నెగ్గి రికార్డు సమం చేయాలని సింధు భావిస్తోంది. ఈ కొత్త ఏడాదిలో క్వార్టర్ ఫైనల్స్ ఆడడం సింధుకు ఇది రెండోసారి. రీసెంట్‌గా మలేసియా ఓపెన్‌లో సింధు తృటిలో ఫైనల్? మిస్సైంది. ఈ టోర్నీలో క్వార్టర్స్‌లో యమగుచిపై నెగ్గిన సింధు సెమీస్‌కు దూసుకెళ్లింది. కానీ, సెమీస్‌లో వాంగ్ (చైనా)ను ఢీ కొట్టిన ఆమె 16-21, 15-21 తేడాతో ఓడి ఫైనల్ చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇక రెండు వారాల్లోనే మరోసారి క్వార్టర్స్‌కు చేరుకుంది. ఈసారి కూడా అత్యుత్తమ ప్రదర్శనతో సెమీస్ చేరాలని సింధు భావిస్తోంది. 2009లో సింధు బ్యాడ్మింటన్‌లో అరంగేట్రం చేసింది. తన సుదీర్ఘ కెరీర్?లో ఆమె ఎన్నో ఘనతలు సాధించింది. ఇప్పటిదాకా కెరీర్‌లో 732 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 500 మ్యాచ్‌ల్లో నెగ్గింది. ఇందులో 456 విజయాలు BWF టూర్‌లో సాధించినవే. 2013లో బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్స్‌షిప్స్‌లో బ్రాంజ్ మెడల్ నెగ్గింది. ఈ ఛాంపియన్‌షిప్స్‌లో బ్రాంజ్ నెగ్గిన భారత తొలి షట్లర్‌గా రికార్డు కొట్టింది. అలాగే 2016 రియో ఒలింపిక్స్‌లో ఫైనల్ చేరింది. అయితే ఫైనల్‌లో రన్నరప్‌గా నిలిచి సిల్వర్ పట్టేసింది. దీంతో భారత్ నుంచి ఒలింపిక్స్‌లో బ్యాడ్మింటన్ ఈవెంట్?లో ఫైనల్? చేరిన తొలి అథ్లెట్‌గా రికార్డు సృష్టించింది. ఆ తర్వాత 2020 టోక్యో ఒలిపింక్స్‌లో బ్రాంజ్ మెడల్ నెగ్గింది.



## అక్షర్ పటేల్ గాయంతో టీమ్ ఇండియా ఆందోళన!

అక్షర్ పటేల్ భారత్, న్యూజిలాండ్ మధ్య నాగ్‌పూర్‌లో బుధవారం జరిగిన మొదటి ı20 మ్యాచ్‌లో గాయపడ్డాడు. వాస్తవానికి, బౌలింగ్ చేస్తున్నప్పుడు, అక్షర్ డారిల్ మిచెల్ కొట్టిన షాట్‌ను అందుకోవడానికి ప్రయత్నించగా, బంతి అతని ఎడమ చేతి చూపుడు వేలి పైభాగానికి తగిలింది. బంతి తగలగానే అతని వేలి నుంచి రక్తం వచ్చింది. బంతి తగిలే సమయానికి అక్షర్ ఓవర్లో మూడు బంతులు మాత్రమే వేశాడు. అక్షర్ ఎడమ చేతి వాటం బౌలర్ కావడంతో, అతను తన ఓవర్ పూర్తి చేయకుండానే మైదానం నుంచి వెళ్లిపోయాడు. అక్షర్ ఓవర్లోని మిగిలిన మూడు బంతులను అభిషేక్ శర్మ వేశాడు. అక్షర్ మైదానం నుంచి వెళ్ళిపోవడం పెద్ద ప్రశ్నలను లేవనెత్తుతోంది, ఇందులో 2026 ప్రపంచ కప్ నుంచి అతను వైదొలగడం కూడా ఒకటి. అక్షర్‌ను రాబోయే ı20 ప్రపంచ కప్ కోసం టీమ్ ఇండియా వైస్ కెప్టెన్‌గా నియమించారు. అతను టోర్నమెంట్ నుంచి వైదొలగడం గురించి మాట్లాడితే, అక్షర్ గాయంపై దీజజ× నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక అప్‌డేట్ రాలేదు. అంతేకాకుండా, భారత ఆల్ రౌండర్ గాయం ఎంత తీవ్రంగా ఉందో కూడా తెలియరాలేదు. నాగ్‌పూర్‌లో జరిగిన మొదటి ı20లో టీమ్ ఇండియా న్యూజిలాండ్‌ను ఓడించి సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. మ్యాచ్‌లో టీమ్ ఇండియా మొదట బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. ఇది ı20లలో న్యూజిలాండ్‌పై భారత్ సాధించిన అత్యధిక స్కోరు. ఈ సమయంలో, మెన్ ఇన్ బ్లూ కోసం అభిషేక్ శర్మ 35 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సర్లతో 84 పరుగులు చేశాడు. అనంతరం ఛేజింగ్‌కు దిగిన కివీ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 190 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ సమయంలో, గ్లెన్ ఫిలిప్స్ జట్టు కోసం మంచి బ్యాటింగ్ చేస్తూ 40 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 78 పరుగులు చేశాడు. అయితే, ఫిలిప్స్ ఇన్నింగ్స్ జట్టుకు విజయాన్ని అందించలేకపోయింది. సిరీస్‌లో రెండో మ్యాచ్ జనవరి 23, ఆదివారం నాడు జరగనుంది.

# జట్టును ఎంపిక చేసే ప్రక్రియ అత్యంత క్లిష్టమైనది

- కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది
- కెప్టెన్‌కు ఇది అత్యంత అత్యంత క్లిష్టమైన అంశం
- జట్టు ఎంపికలో అందరినీ సంతృప్తి పర్చలేము
- ఆటగాడికి ఎందుకు ఆడించట్లేదో చెప్పాలి
- టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ




టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ జట్టు ఎంపిక విషయంపై కీలక కామెంట్స్ చేశాడు. జట్టు ఎంపికలో కఠిన నిర్ణయాలు తీసుకోవడం చాలా కష్టమైన విషయమని అన్నాడు. అయితే ఒక ఆటగాడిని మ్యాచ్‌లో ఆడించకుండా, ఎందుకు పక్కన పెట్టామో అతడికి వివరించాల్సిన అవసరం ఉందని రోహిత్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. వచ్చే నెలలో భారత్- శ్రీలంక సంయుక్త వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్?కప్?నకు రోహిత్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలో పలు విషయాలు షేర్ చేసుకున్నాడు. 'జట్టును ఎంపిక చేసే ప్రక్రియ అత్యంత క్లిష్టమైనది. ఈ క్రమంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా కెప్టెన్‌కు ఇది అత్యంత అత్యంత క్లిష్టమైన అంశం. జట్టు ఎంపికలో అందరినీ సంతృప్తి పర్చలేము. అయితే ఎందుకు పక్కన పెట్టామో మాత్రం ఆటగాడికి వివరంగా చెప్పడం అనేది ముఖ్యం. 2022 ఆసియా కప్, టీ20వరల్డ్‌కప్ టోర్నీల్లో శ్రేయస్ అయ్యర్‌ను కాదని బౌలింగ్ చేయగలిగే దీపక్ హుడాను తీసుకున్నాం. టీమ్ బ్యాలెన్స్‌గా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నేను, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ స్వయంగా అయ్యర్‌కు తెలియజేశాం' 'ఇక 2023 వన్డే వరల్డ్‌కప్ టోర్నమెంట్‌లో స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో పేసర్ మహ్మద్ సిరాజ్‌కు కూడా ఇదే మాదిరిగా వివరించి చెప్పాం. రానున్న టీ20 ప్రపంచ కప్‌లో టీమిండియా సత్తా చాటుతుందనే నమ్మకం ఉంది. టీమ్‌లో 80 నుంచి 90 శాతం మంది ఆటగాళ్లు గత రెండేళ్లుగా కలిసే ఆడుతున్నారు. టీమ్ యావరేజ్ వయసు 25 ఏళ్లు ఉండటం కూడా కలిసొచ్చే అంశమే' అని రోహిత్ శర్మ తెలిపాడు. అలాగే రోహిత్ తన కెరీర్‌లో తొలిసారి టీ20 ప్రపంచకప్‌లో ఆడడం లేదు. 2007లో ప్రారంభమైన ఈ పొట్టి కప్ టోర్నీ ప్రతీ ఎడిషన్?లో రోహిత్ ఆడాడు. అయితే టీ20 ఫార్మాట్‌రు రిటైర్మెంట్ ప్రకటించడంతో హిట్‌మ్యాన్ ఈసారి పొట్టికప్‌కు దూరమైయ్యాడు. దీంతో తొలిసారిగా ఈ టోర్నమెంట్‌ను ఇంటి నుంచి చూడబోతుండడం తనకు వింత అనుభవమని రోహిత్ అన్నాడు. 'నా కెరీర్‌లో ఇప్పటి వరకు జరిగిన ప్రతి టీ20 వరల్డ్ కప్ ఎడిషన్‌లో నేను ఆడాను. కానీ, ఇప్పుడు తొలిసారి ఇంటి నుంచి వరల్డ్‌కప్ మ్యాచ్‌లు చూడనుండటం వింతగా అనిపిస్తుంది. ఒకవేళ స్టేడియానికి వెళ్లి చూసినా కూడా, అది గతంలో మాదిరిగా ఉండదు. ఇదొక కొత్త అనుభూతిని ఇస్తుంది' అని రోహిత్ అన్నాడు. కాగా, వచ్చే నెల 07న భారత్- శ్రీలంక సంయుక్త వేదికలుగా టీ20 వరల్డ్‌కప్ ప్రారంభం కానుంది. ఇందులో భారత్ గ్రూప్ Aలో ఉంది. లీగ్ స్టేజ్‌లో నమీబియా, నెదర్లాండ్స్, యూఎస్ఏ, పాకిస్థాన్‌తో తలపడనుంది. ఇందులో మూడు మ్యాచ్‌లు భారత్‌లోనే జరగనున్నాయి. పాకిస్థాన్‌తో మాత్రం కొలంబో వేదికగా ఆడనుంది. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మకు అరుదైన గౌరవం దక్కింది. అతడికి అజింక్య డీవై పాటిల్ యూనివర్సిటీ ప్రతిష్ఠాత్మక గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. శనివారం ఈ యూనివర్సిటీలో జరగబోయే 10వ స్నాతకోత్సవ కార్యక్రమంలో రోహిత్ ఈ పురస్కారం అందుకోనున్నాడు. క్రికెట్‌కు రోహిత్ చేసిన సేవకు, ఆదర్శ నాయకత్వానికి గాను డాక్టరేట్ అందజేయనున్నట్లు వర్సిటీ యాజమాన్యం తెలిపింది. దీంతో హిట్‌మ్యాన్ రోహిత్‌కు గౌరవం కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచిపోనుంది.

## టీ20 ప్రపంచకప్‌లో స్కాట్లాండ్‌కు చాన్స్!



2026 టీ20 ప్రపంచకప్ కోసం భారత్‌కు తమ జట్టును పంపేది లేదని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మరోసారి స్పష్టం చేసింది. డాకాలో గురువారం క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్, సీనియర్ ఆటగాళ్లు , బోర్డు సభ్యుల మధ్య జరిగిన కీలక సమావేశం తర్వాత ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. భారత్‌లో భద్రతా పరమైన ఆందోళనలు ఇంకా తొలగిపోలేదని, అందుకే తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ పట్టుబడుతోంది. ఈ నిర్ణయం పూర్తిగా తమ ప్రభుత్వానిదేనని ఆసిఫ్ నజ్రుల్ స్పష్టం చేశారు.బంగ్లాదేశ్ అభ్యర్థనను అంతర్జాతీయ క్రికెట్ మండలి తిరస్కరించింది. భారత్‌లో ఆటగాళ్లకు ఎలాంటి ముప్పు లేదని స్వతంత్ర భద్రతా సంస్థల నివేదికలు చెబుతున్నాయని ఐసీసీ పేర్కొంది. టోర్నీ ప్రారంభానికి కొద్ది రోజుల ముందు షెడ్యూల్ మార్చడం అసాధ్యమని, బంగ్లాదేశ్ తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి 24 గంటల సమయం ఇస్తున్నామని హెచ్చరించింది. ఒకవేళ బంగ్లా రాకపోతే, వారి స్థానంలో గ్రూప్-సి లో స్కాట్లాండ్ ను చేరుస్తామని ఐసీసీ బోర్డు ఇప్పటికే ఓటింగ్ ద్వారా నిర్ణయించింది.ఐసీసీ అల్టిమేటంపై బీసీబీ ప్రెసిడెంట్ అమీనుల్ ఇస్లాం ఘాటుగా స్పందించారు. ఒక అంతర్జాతీయ సంస్థ ఇలాంటి అల్టిమేటం ఇవ్వడం సరికాదు. మా దేశంలో 20 కోట్ల మంది క్రికెట్ అభిమానులు ఉన్నారు, మేము లేకపోతే ఐసీసీకే భారీ నష్టం అని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే శ్రీలంకను కో-హోస్ట్ అని పిలవడాన్ని ఆయన తప్పుబట్టారు, ఇది కేవలం హైబ్రిడ్ మోడల్ మాత్రమేనని అన్నారు. ఐసీసీ సమావేశంలో జరిగిన కొన్ని చర్చలు దిగ్భ్రాంతికి గురిచేశాయని, తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. రాజకీయ ద్వేషంతో తీసుకుంటున్న ఈ నిర్ణయాలు బంగ్లాదేశ్ క్రికెట్ భవిష్యత్తును ప్రమాదంలో పడేసే అవకాశం ఉంది. ఒకవేళ ఈ ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ వైదొలిగితే, భవిష్యత్తులో ఐసీసీ నుంచి వచ్చే నిధులు, ఇతర దేశాలతో ద్వైపాక్షిక సిరీస్‌లపై తీవ్ర ప్రభావం పడుతుంది. ముఖ్యంగా భారత్ వంటి బలమైన క్రికెట్ బోర్డుతో సంబంధాలు దెబ్బతినడం వల్ల బంగ్లాదేశ్ ఆర్థికంగా కూడా కుప్పకూలే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఐసీసీ తన డెడ్‌లైన్ తర్వాత ఏ రకమైన కఠిన చర్యలు తీసుకుంటుందో అన్నది ఇప్పుడు క్రీడా లోకంలో హాట్ టాపిక్‌గా మారింది.

## అభిషేక్ శర్మను ఆకాశానికి ఎత్తిన గవాస్కర్




లెజెండరీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ యువ సంచలనం అభిషేక్ శర్మపై ప్రశంసల వర్షం కురిపించారు. న్యూజిలాండ్‌తో జరిగిన మొదటి టీ20 మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఆడిన మెరుపు ఇన్నింగ్స్ ఇప్పుడు క్రీడా లోకంలో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం 35 బంతుల్లో 84 పరుగులు చేసి భారత విజయంలో కీలక పాత్ర పోషించిన ఈ యువ ఆటగాడి శైలిని గవాస్కర్ కొనియాడారు. ముఖ్యంగా అభిషేక్ శర్మ బ్యాటింగ్ వేగాన్ని తన కాలం నాటి క్రికెట్‌తో పోలుస్తూ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.మ్యాచ్ ముగిసిన తర్వాత ఒక క్రీడా ఛానెల్‌తో మాట్లాడిన సునీల్ గవాస్కర్, అభిషేక్ శర్మ బ్యాటింగ్ పట్ల తన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. "ప్రస్తుత తరం ఆటగాళ్ల బ్యాటింగ్ శైలిని చూస్తుంటే అద్భుతంగా అనిపిస్తోంది. అభిషేక్ శర్మ కేవలం 18 బంతుల్లోనే తన అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. నిజం చెప్పాలంటే, నా కాలంలో నేను ఒక పరుగు తీయడానికి ఎన్ని బంతులు తీసుకునేవాడినో, ఇప్పుడు ఈ అబ్బాయి అన్ని బంతుల్లో ఏకంగా యాభై పరుగులు పూర్తి చేస్తున్నాడు" అని గవాస్కర్ చమత్కరించారు. తన సుదీర్ఘ కెరీర్‌లో గవాస్కర్ రక్షణాత్మక ధోరణికి పేరుగాంచిన సంగతి తెలిసిందే. అందుకే ప్రస్తుత టీ20 ఫార్మాట్‌లో బ్యాటర్లు చూపిస్తున్న దూకుడును ఆయన వింతగా, అద్భుతంగా భావిస్తున్నారు.అభిషేక్ శర్మ కేవలం కళ్లు మూసుకుని బ్యాట్ ఊపడం లేదని, ప్రతి షాట్ వెనుక ఒక పద్ధతి ఉందని గవాస్కర్ విశ్లేషించారు. "చాలామంది యువ ఆటగాళ్లు కేవలం హిట్టింగ్ చేయడానికే ప్రయత్నిస్తారు. కానీ అభిషేక్ దగ్గర సరైన టైమింగ్ ఉంది. అతను మైదానం నలుమూలల షాట్లు ఆడగలడు. ముఖ్యంగా స్పిన్నర్లపై అతను విరుచుకుపడుతున్న తీరు భారత క్రికెట్ భవిష్యత్తుకు శుభసూచకం" అని గవాస్కర్ పేర్కొన్నారు. ఈ ఇన్నింగ్స్ ద్వారా అభిషేక్ శర్మ టీ20 క్రికెట్‌లో 5 వేల పరుగుల మైలురాయిని కూడా చేరుకున్నాడు. అది కూడా ప్రపంచంలోనే అత్యంత తక్కువ బంతుల్లో (2898 బంతులు) ఈ ఘనత సాధించిన ఆటగాడిగా నిలవడం విశేషం.భారత జట్టు ఓపెనింగ్ స్థానం కోసం తీవ్రమైన పోటీ ఉన్న తరుణంలో అభిషేక్ శర్మ ఇలాంటి ప్రదర్శన చేయడం సెలెక్టర్లకు సవాలుగా మారింది. సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజం నుంచి ప్రశంసలు అందుకోవడం అభిషేక్‌కు పెద్ద బూస్ట్ అని చెప్పవచ్చు. గవాస్కర్ ఇంకా మాట్లాడుతూ, "అతని ఇన్నింగ్స్‌లో ఎక్కడా అనవసరమైన భయం కనిపించలేదు. కివీస్ బౌలర్లు ఎంత వేగంగా బంతులు వేసినా, అతను ఎంతో ప్రశాంతంగా వాటిని సరిహద్దులు దాటించాడు. ఇలాంటి నిర్భయమైన క్రికెట్ ఇప్పుడు భారత జట్టుకు చాలా అవసరం" అని అన్నారు.సోషల్ మీడియాలో కూడా గవాస్కర్ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. 'లిటిల్ మాస్టర్' స్వయంగా ప్రశంసించారంటే అభిషేక్ శర్మలో ఎంతటి ప్రతిభ ఉందో అర్థం చేసుకోవచ్చని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. యువరాజ్ సింగ్ పర్యవేక్షణలో రాటుదేలిన అభిషేక్, ఇప్పుడు భారత జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ఈ మ్యాచ్ కేవలం ఒక ఆరంభం మాత్రమేనని, రాబోయే రోజుల్లో అతను మరిన్ని రికార్డులు సృష్టిస్తాడని క్రీడా విశ్లేషకులు జోస్యం చెపుతున్నారు.

# ఇక రెగ్యులర్ ధరలకే మనశంకర్ వరప్రసాద్ టిక్కెట్లు

చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'మన శంకరవరప్రసాద్‌గారు'. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. అంతేకాదు, చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన మూవీగానూ రికార్డు సృష్టించింది. ఇప్పటివరకూ ఈ మూవీ రూ.300కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది.ఇన్ని రోజులు తెలుగు రాష్ట్రాల్లో పెంచిన టికెట్ ధరలు అమల్లో ఉండగా, ఇకనుంచి రెగ్యులర్ ధరకే టికెట్లు లభించనున్నాయి. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈ మూవీకి రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు టికెట్ ధరలు పెంచుకునేందుకు పది రోజులు అనుమతి ఇచ్చాయి. ఇప్పుడు ఆ గడువు ముగియడంతో సాధారణ ధరకే టికెట్లు లభించనున్నాయి. ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో అలరిస్తున్న మూవీ నేటినుంచి మరింత ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుందని చిత్ర వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. చిరంజీవి నటన, అనిల్ రావిపూడి టేకింగ్, భీమ్స్ మ్యూజిక్, చివరిలో వెంకటేశ్ మెరుపులు సినిమాను విజయపథంలో నడిపాయి. మరోవైపు ఈ మూవీ ఓవర్సీస్‌లోనూ అదరగొడుతోంది. ఇప్పటివరకూ 4.2 మిలియన్ డాలర్లు వసూలు చేసి 5 మిలియన్ క్లబ్ వైపు పరుగులు తీస్తోంది. చిరంజీవి సినీ ప్రయాణంలో అతిపెద్ద విజయంగా 'మన శంకరవరప్రసాద్‌గారు' నిలవడంపై పవన్ కల్యాణ్‌కు చెందిన పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్, చిరు బృందానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపింది. 'మెగా బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధించిన సందర్భంగా చిరంజీవి గారికి, అలాగే చిత్ర యూనిట్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. చిరు అద్భుతమైన సినీ ప్రస్థానంలో ఇది మరో విజయవంతమైన చిత్రంగా నిలిచింది. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన అనిల్ రావిపూడి గారికి ప్రత్యేక అభినందనలు. చిరంజీవి, వెంకటేశ్ ఒకే తెరపై కలిసి కనిపించడం ప్రేక్షకులకు నిజంగా అపూర్వ ఆనందాన్ని కలిగించింది. భీమ్స్ సిసిరోలియో అద్భుత సంగీతం, ప్రేక్షకుల హృదయాలకు చేరువయ్యే చిత్రాన్ని అందించిన నిర్మాతలు సాహు గారపాటి, సుష్మితకు ప్రత్యేక అభినందనలు అని పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ పేర్కొంది.





## 26న డేవిడ్‌రెడ్డి ఫస్ట్ లుక్ విడుదల

మంచు మనోజ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చేసింది. కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉన్న మనోజ్, ఇప్పుడు తన తదుపరి ప్రాజెక్ట్‌తో బాక్సాఫీస్ వద్ద గట్టి దెబ్బ కొట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డేవిడ్ రెడ్డి' కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ జనవరి 26న, అంటే రిపబ్లిక్ డే సందర్భంగా విడుదల చేయ-ఁబోతున్నట్లు మనోజ్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రకటనతో మెగా యాక్షన్ కోసం ఎదురుచూస్తున్న అభిమానుల్లో ఒక్కసారిగా జోష్ పెరిగింది. ఒక భీకరమైన శకం మొదలవుతోంది అంటూ మనోజ్ పెట్టిన క్యాప్షన్ సినిమా ఏ రేంజ్ లో ఉండబోతుందో హింట్ ఇస్తోంది. ఈ చిత్రానికి హనుమ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా, 'కె.జి.ఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు. అంతేకాకుండా, ఎడిటర్ ఉజ్వల్ కులకర్ణి, ట్ మాస్టర్ సుప్రీమ్ సుందర్ వంటి అగశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం పనిచేస్తుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, హ్యాష్ ట్యాగ్‌లు చూస్తుంటే మనోజ్ ఈసారి మాస్ అండ్ వయొలెంట్ లుక్‌లో కనిపించబోతున్నట్లు అర్థమవుతోంది.

## ఓటిటి నెట్‌ఫ్లిక్స్‌లోకి దురంధర్




బాలీవుడ్‌లో ఎలాంటి భారీ అంచనాలు లేకుండా విడుదలై సంచలన విజయాన్ని నమోదు చేసిన లేటెస్ట్ సెన్సేషన్ 'దురంధర్'. దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో దూసుకెళ్లింది. ఇండియన్ ఆర్మీ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన ఈ యాక్షన్ డ్రామా ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా రూ.1400 కోట్లకు పైగా వసూళ్లు సాధించి సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ పాత్రలో నటించి మరోసారి తన స్టార్‌డమ్‌ను నిరూపించుకోగా, సారా అర్జున్ హీరోయిన్‌గా ఆకట్టుకుంది. అలాగే అక్షయ్ ఖన్నా చేసిన స్పెషల్ రోల్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. దురంధర్ మూవీ త్వరలోనే ఓటీటీలో విడుదల కానుంది. ఈ సినిమా ఓటీటీ హక్కులను ప్రముఖ స్ట్రీమింగ్ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం జనవరి 30 నుంచి దురంధర్ సినిమాను నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ వార్త బయటకు రావడంతో థియేటర్లలో చూడలేకపోయిన ప్రేక్షకులతో పాటు, ఇప్పటికే చూసినవాళ్లు కూడా మళ్లీ మళ్లీ చూడాలని ఆసక్తి చూపిస్తున్నారు. ఓటీటీలో ఈ సినిమాకు భారీ డిమాండ్ ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. థియేటర్ కలెక్షన్లతోనే కాదు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోనూ కొత్త రికార్డ్స్ క్రియేట్ చేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ఈ సినిమాకు సీక్వెల్ కూడా రాబోతున్న విషయం తెలిసిందే. దురంధర్ సీక్వెల్‌ను మార్చి 19న విడుదల చేయనున్నట్టుగా మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు.

## హిందీ సక్రాంతికి వస్తున్నాంలో రాశీఖన్నా

దక్షిణాదితోపాటు అటు హిందీలోనూ అప్పడప్పుడూ అవకాశాల్ని అందుకుంటున్న రాశీఖన్నాకి అక్షయ్‌కుమార్‌తో కలిసి నటించే అవకాశం సొంతమైనట్టు సమాచారం. తెలుగులో విజయవంతమైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాని హిందీలో అక్షయ్ కుమార్ కథానాయకుడిగా రీమేక్ చేస్తున్నారు. ఇందులో భార్య పాత్రలో విద్యాబాలన్ నటిస్తుండగా, ప్రియురాలి పాత్రలో రాశీఖన్నా నటించనున్నట్టు సమాచారం. తెలుగులో మీనాక్షి చౌదరి చేసిన పాత్ర రాశి సొంతమైందన్నమాట. మొదట మీనాక్షి పేరునే పరిశీలించిన చిత్రబృందం, ఆ తర్వాత ఆ పాత్ర కోసం రాశిని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది.





## చిరు మూవీలో కృతిశెట్టి

'వాల్తేరు వీరయ్య' తర్వాత అగ్ర కథానాయకుడు చిరంజీవి, దర్శకుడు బాబీ కలిసి మరో సినిమా చేయబోతున్నారు. . కూతురు సెంటిమెంట్ ప్రధానంగా సాగే కథతో ఈ చిత్రం రూపొందనున్నట్టు సమాచారం. ఇందులో కూతురు పాత్ర కోసం కృతిశెట్టి ఎంపిక దాదాపు ఖరారైనట్టు తెలుస్తోంది. ఈ సినిమాలోనే మలయాళ స్టార్ మమ్ముట్టి కూడా ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. దీనిపై త్వరలోనే ప్రకటన రానుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463